# విశాలాంధ్ర గోదావరి జిల్లా
## కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**జిల్లా ఎస్‌పి సతీష్ కుమార్**

**విశాలాంధ్ర - కాకినాడ :** నగర గణేశ ఉత్సవ సమితి 34వ ఆహ్వాన పత్రికను కాకినాడ జిల్లా ఎస్‌పి సతీష్ కుమార్ ఆవిష్కరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నగర గ్రామీణ కన్వీనర్ యెనిమిరెడ్డి మాలకొండయ్య ఆధ్వర్యంలో సమితి పధాధికారుల బృందం తొలుతగా అడిషనల్ ఎస్‌పిపి శ్రీనివాస్‌కు వినతి

పత్రాన్ని అందజేసి గణేశ ఉత్సవ అంశాలను చర్చించారు. అనంతరం ఎస్‌పి ఛాంబర్‌లో జరిగిన ఆవిష్కరణ సందర్భంగా ఎస్‌పి సతీష్ కుమార్ మాట్లాడుతూ సంప్రదాయ ఉత్సవాలను ప్రతి ఉత్సవ కమిటీ ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. శాంతి భద్రతల నిర్వాహణలో పోలీసు పర్యవేక్షణకు సహకరించాలని కోరారు. నవరాత్రి పూజలకు పరిమితమైన మండపాలకు చలానా రహితమైక్ అనుమతులు ఇవ్వాలని సమితి వినతి పత్రంలో కోరింది. పోలీస్ స్టేషన్ల పరిధిలో వినాయక మండపాల నిర్వాహకులతో గణేశ నిమజ్జనానికి దోహదమయ్యే ఏర్పాట్లపై ముందస్తు సమీక్షా సమావేశాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. సమితి కో ఆర్డినేటర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ ప్రతి ఉత్సవ కమిటీకి అభినందన పత్రాలు అందిస్తామని తెలిపారు. గౌరవ సలహాదారు దువ్వూరి సుబ్రహ్మణ్యం, గ్రామీణ కార్యదర్శి రంభాల వేంకటేశ్వరరావు, పెండెం సత్యనారాయణ, కొక్కిలిగడ్డ గంగరాజు, బొలిశెట్టి రామకృష్ణ, కవికొండల భీమశేఖర్, సిహెచ్‌ఎం కుమార్, కోలా ఎల్లారావు, సరగడ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో ఇళ్ల పట్టాలు

**విశాలాంధ్ర - కాకినాడ రూరల్ :** మత్స్యకార గ్రామం సూర్యారావు పేట గ్రామస్తులకు వారం రోజుల్లో ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని మాజీ మంత్రి, జిల్లా వైకాపా అధ్యక్షులు, కాకినాడ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. స్థానిక వైద్య నగర్ ఎమ్మెల్యే కన్నబాబు క్యాంపు

కార్యాలయంలో మాజీ సర్పంచ్ కోమలి సత్యనారాయణ ఆధ్వర్యంలో సూర్యారావుపేట లైట్ హౌస్ పరకాలవ నుండి సుమారు వందమంది మత్స్యకార శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన బీసీలు 100 మంది కన్నబాబు సమక్షంలో పార్టీలో చేరారు. వైసిపి కండువా కప్పి కన్నబాబు సాదరంగా పార్టీలోకి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ ఎంతోకాలంగా ఇళ్ల పట్టాల కోసం సూర్యాపేట గ్రామంలో పంచాయతీ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో గ్రామ ప్రజల కోరిక మేరకు అక్కడే లేఅౌట్ చేసి సుమారు 275 మందికి పట్టాలిస్తామని అధైర్య పడద్దని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపిశెట్టి పద్మజా బాబ్జి, జడ్పిటిసి నూరుకుర్తి రామకృష్ణ కిట్టు, సూర్యారావు పేట సర్పంచ్ సూరాడ చిన్ని రాజు, మండల సేవాదళ్ అధ్యక్షుడు కృష్ణంరాజు, సూర్యారావు పేట గ్రామస్తులు పాల్గొన్నారు.

## హౌసింగ్ లోన్ పేరుతో వైసీపీ నేత మోసం

**విశాలాంధ్ర - అయినవిల్లి :** మండలంలోని శానపల్లిలంకలో హౌసింగ్ లోన్‌లు ఇప్పిస్తానని స్థానికులను నమ్మించి మోసం చేసిన బుజ్జి అనే వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామ ఎంపిటిసి పచ్చి మాల సుబ్బారావు, మరి కొందరు

కలిసి మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ జెవిఎస్ దీక్షితులుకు గురువారం వినతిపత్రం సమర్పించారు. దీనికి సంబంధించి బాధితులు తెలిపిన వివరాల ప్రకారం శానపల్లిలంక గ్రామ సచివాలయం పరిధిలో సుమారు 69 మందికి కొత్త ఇళ్ళు కట్టుకోవడానికి ప్రభుత్వం హౌసింగ్ లోన్లు మంజూరు చేసింది. లబ్ధిదారులకు లోన్‌కు సంబంధించిన సొమ్ము అందడానికి ఆలస్యం కావడంతో ఆ గ్రామంలో వైసిపి నాయకుడిగా చెలామణి అవుతున్న బుజ్జి అనే వ్యక్తి దానిని అవకాశంగా తీసుకున్నాడు. లోన్ డబ్బులు త్వరగా ఇప్పిస్తానని చెప్పి 19 మంది దళితుల వద్ద నుంచి వెయ్యి రూపాయలు చొప్పున వసూలు చేసాడు. లోన్ డబ్బులు ఎంతకీ రాకపోవడంతో అతని ఘరానా మోసం బయట పడింది. దాంతో అతగాడి పై అధికారులకు ఫిర్యాదు చేశారు.

## యువగళం పాదయాత్రకు నెహ్రూ సంఘీభావం

**విశాలాంధ్ర - జగ్గంపేట :** టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువ గళం పాదయాత్రకు సంఘీభావంగా టిడిపి నేత జ్యోతుల నెహ్రూ గురువారం పాలకొల్లు బయలుదేరి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పాలకొల్లులో జరుగుతున్న లోకేష్ పాదయాత్రకు



నియోజకవర్గంలోని నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలతో కలిసి జ్యోతుల నెహ్రూ బయలుదేరి వెళ్లారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈ ప్రభుత్వ రాక్షస పరిపాలనపై సమరభేరి మోగించి రాష్ట్ర భవిష్యత్తు కోసం, భావితరాలకు బంగారు బాటలు వేసేందుకు జరుగుతున్న పాదయాత్ర పై వైసీపీ అల్లరి మూకలు దాడి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వివిఎస్ అప్పలరాజు, జంపన సీతారామచంద్ర వర్మ, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, మంగ రౌతు రామకృష్ణ, చదరం చంటిబాబు, కన్నబాబు, జీను మణిబాబు, అడపా భరత్ బాబు, ఉంగరాల రాము, వీరం రెడ్డి కాశిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నల్లూరులో రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవం

**విశాలాంధ్ర - కపిలేశ్వరపురం :** అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండల సచివాలయ పరిధిలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్దకే ఉచిత వ్యవసాయ పంటల బీమా, పంట నష్ట పరిహారం, రాయితీ విత్తనాలు, ఎరువులు వంటి పలు రకాల సేవలు అందిస్తున్న ఘనత

సీఎం జగన్‌కే దక్కు తుందని ఎమ్ఎల్‌సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. కపిలేశ్వరపురం మండలం నల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్ఎల్‌సీ తోట ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్ఎల్‌సీ తోట రైతులను ఉద్దేశించి మాట్లాడారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలనే ఉద్దేశంతో ఆధునిక యంత్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తోట తెలిపారు. త్వరలో డ్రోన్‌ల ద్వారా పురుగు మందులు పిచికారీ, ఎరువులు జల్లడం వంటి విధానాలు రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చి, కూలీల కొరత అధిగమించడం జరుగుతుందని తోట వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి దుర్గా రావు, జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, ఆర్‌బికె సలహా కమిటీ చైర్మన్ పుట్టా కృష్ణబాబు, సర్పంచ్ కురుపూడి ఉదయశ్రీరాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**విశాలాంధ్ర - కాకినాడ సిటీ :** కాకినాడ దుమ్ములపేట డెయిరీ ఫారం సెంటర్ దుర్గమ్మ గుడిలో సంఘ సేవ సమితి అధ్యక్షులు పెనుపోతు తాతారావు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మనిషి అవయవాలలో కళ్ళు ప్రధానమైనదని, కంటి చూపు మనిషికి వెలుగునిస్తుందని తెలిపారు. ఆ వెలుగు మనకు జీవనాధారం అన్నారు. వైద్య శిబిరంలో బిపి, షుగర్, కంటి, మరి కొన్ని వ్యాధులకు పరీక్షించి, ఉచిత మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎవరికైతే

ఈ శిబిరంలో కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా నిర్వహిస్తారని పెను పోతు తాతారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురథ చిన్నారావు, జిల్లా మత్స్యకార వాడబలిజి సంఘ అధ్యక్షులు, కామాడి దశరథుడు, చాట్ల రాజు, సడిపల్లి శ్రీనివాస్, పెనుపోతుల కనకరాజు పాల్గొన్నారు.

# సీబీసీఎన్సీలో అక్రమ నిర్మాణాలు

### క్రైస్తవ సంఘాల ఆందోళన

**విశాలాంధ్ర - కాకినాడ :** కంచే చేను మేస్తున్న చందంగా మారింది కాకినాడ సీబీసీఎన్సీ పరిస్థితి..క్రైస్తవ మైనారిటీ ఆస్తులను కాపాడాల్సిన వ్యక్తి దగ్గరుండి మరీ కబ్జా రాయుళ్లకు సహకరిస్తున్నారు. అందుకు నిదర్శనమే సిబిఎం కాంపౌండ్‌లో జరుగుతోన్న అనధికార నిర్మాణాలు. దీనిపై గత కొంత కాలంగా క్రైస్తవ సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. ఎట్టకేలకు గురువారం కాకినాడ నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు పోలీసుల సహకారంతో సిబిఎం కాంపౌండ్‌లోకి ప్రవేశించారు. అక్కడ జరుగుతోన్న నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేవని ప్రకటించి తక్షణమే నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశించారు. గత శనివారమే టౌన్ ప్లానింగ్ అధికారులు ఇచ్చిన మౌఖిక ఆదేశాలను ఏ మాత్రం లెక్క

చేయకుండా నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు గుర్తించిన టౌన్ ప్లానింగ్ అధికారులు నేరుగా అక్కడికి చేరుకున్నారు. పోలీసుల సహకారంతో సిబిఎం కాంపౌండ్‌లోకి వెళ్లారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మిషనరీ ఆస్తుల్లో ఎవరు నిర్మాణాలు చేపట్టారు. వారికి లోనికి వెళ్లేందుకు అనుమతులు ఎలా వచ్చాయనేది ప్రశ్నార్థకంగా మారింది.

**టౌన్‌ప్లానింగ్ అధికారుల వివరణ :** కాకినాడ సిబిసిఎన్సి గ్రౌండ్లో అనధికార కట్టడం జరుగుతోందని ఫిర్యాదు అందిన నేపథ్యంలో జరుగుతున్న పనులను ఆపాలని టౌన్ ప్లానింగ్ సిబ్బంది గురువారం అక్కడికి వచ్చారు. అనంతరం టిపిఎస్ ఎం.వెంకటరమణ మాట్లాడుతూ సిబిసిఎన్సి గ్రౌండులో అనధికార కట్టడం నిర్మాణం జరుగుతుందని తమకు ఫిర్యాదు అందిందని దీంతో ఉన్నతాధికారులు ఆ పనులు ఆపాలని పంపడంతో తాము

జరుగుతున్న పనులను ఆపించి అక్కడ ఉన్న మూడు జేసిబిలను కాకినాడ పాత మున్సిపల్ కార్యాలయానికి తరలించినట్లు చెప్పారు. ఈ కట్టడాలకు ఎటువంటి అనుమతులు ప్రణాళిక శాఖ నుండి తీసుకోలేదని రమణ తెలిపారు.

## నీటి మీటర్ల బకాయిలపై దృష్టి పెట్టండి

**ఏఈలకు వసూళ్ల బాధ్యత**

**విశాలాంధ్ర - కాకినాడ :** నీటి మీటర్ల ద్వారా వసూళ్లు కావలసిన బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బకాయిల వసూళ్లకు ఏఈలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం నీటి మీటర్ల బకాయిలపై ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్,రెవెన్యూ, విభాగానికి చెందిన అధికారులతో కమిషనర్ సమీక్షించారు. వివిధ విభాగాల సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉన్నందున, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఏఈలు, ఏమినిటీ కార్యదర్శులు నీటి మీటర్ల బకాయిల వసూళ్ల బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లకు సంబంధించి ఇప్పటికే నోటీసులు కూడా జారీ చేశామని కమిషనర్ చెప్పారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఆర్వోలు చెక్కా రమణ నిర్మలా కుమారి, డిఈ సుబ్బారావు, ఏఈలు వై.నాగేశ్వరరావు, లోవరాజు, రమేష్, సూర్యకుమారి, లక్ష్మీ, విరూపాక్షం తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాల పంపిణీ

**విశాలాంధ్ర - తాళ్లపూడి :** విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, మెటీరియల్ ఇస్తూ ప్రతీ సంవ త్సరం అందిస్తూ విద్య పై

మమకారం పెంచుకున్న ఎ.యస్.ఒ తన కుమారుని చేతుల మీదుగా గురువారం తాళ్లపూడి మండలం లోని 6 ప్రభుత్వ స్కూల్స్‌లో 8 వ తరగతి చదువుతున్న బాల బాలికలకు 6 వేల రూపాయల విలువ చేసే యస్.యం.యం.యస్ పుస్తకాలను అందించారు. ప్రతీ విద్యార్థి జాతీయ ఉపకార వేతన పరీక్షలో ఉత్తీర్ణు లై ప్రతీ సంవత్సరం ప్రభుత్వం అందించే రూ.12,000 పొందాలని జోడాల వెంకట్ కోరారు. మండల విద్యా శాఖ అధికారి బాలమణి మాట్లాడుతూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ విద్య పై అభిమానం చాటుకుంటూ మన్ననలు పొందాలని చెప్తూ వెంకట్ కుమారుడు జోడాల రుచీర్ ను ఆశీర్వదించారు. రెండవ యం.ఈ. ఓ నెహ్రూజి జోడా ల వెంకటేశ్వర రావుకు అభినందన లు తెలియజేస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు సుభాషిణి, భరత్ రాజా, కృష్ణ ప్రసాద్, క్రాంతి కుమార్, శ్రీనివాస్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు ప్రాధాన్యత

**విశాలాంధ్ర -దేవరపల్లి:** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని రంగాలలోనూ ఆదుకుంటుందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పేర్కొన్నారు దేవరపల్లిలో ఎమ్మెల్యే

కార్యాలయంలో బీసీ సంఘాల నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాలలో బీసీలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. గోపాలపురం నియోజకవర్గంలో అన్ని బీసీ సంఘాలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గంలో 10 మంది బీసీలకు మంత్రి పదవులు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనని అన్నారు. ఈ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా వైసీపీ బీసీ సంఘం అధ్యక్షుడు మేడిపోయిన గంగరాజు, బీసీ సంఘం నేతలు పొన్నాడ వెంకటరమణ, జాజిమొగ్గల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భోజనం ప్లేట్ల వితరణ

**విశాలాంధ్ర - తాళ్లపూడి :** తాళ్ళపూడి మండలం మలకపల్లి హై స్కూల్ విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు అవసరమైన భోజనం ప్లేట్స్ ను

పాతశాల పూర్వపు విద్యార్థులు అంద చేశారు. 1993 బ్యాచ్ విద్యార్థులు పెద్దేవం గ్రామానికి చెందిన తిగిరిపల్లి గోపి ఆధ్వర్యంలో 100 స్టీల్ ప్లేట్లను ఆ పాఠశాల ఎచ్.ఎం. వాసవికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ యు.వెంకట్రావు పూర్వ విద్యార్థులు తిగిరిపల్లి గోపి, మేకల పట్టాభి రామారావు, రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు భోజనం పంపిణీ

**విశాలాంధ్ర - తాళ్లపూడి :** జొన్నకూటి నానాజీ కుమార్తె అక్ష పుట్టినరోజు పురస్కరించుకొని 50 మంది అనాధలకు, యాచకులకు, నందన ఫౌండేషన్ ద్వారా భోజనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షుడు ఎస్.కె ఆలీ,

అధ్యక్షుడు దేవరపల్లి రమేష్ , కమిటీ మెంబర్ విజయ్, పాప తండ్రీ నానాజీ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పార్టీ రహితంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు

**విశాలాంధ్ర - పెద్దాపురం :** రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి పార్టీ రహితంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఏపీ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ దొరబాబు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం పెద్దాపురం

పట్టణంలోని 6వ సచివాలయం పరిధిలో 9, 11 వార్డు పరిధిలో కొండయ్యపేటలో మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, జడ్పీటీసీ గవరసాని సూరిబాబు, వైస్ ఎంపీపీ మిరియాల రాజా, ఆ వార్డు కౌన్సిలర్లు పెంటకోట సత్తిబాబు, బలుసు కనకం సచివాలయ సిబ్బందితో కలిసి సచివాలయ పరిధిలో ప్రజలకు అందుతున్న ప్రజా సంక్షేమ పథకాల అమలుపై గడపగడపకు వెళ్ళి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, శానిటరీ ఇన్స్పెక్టర్ దావీదురాజు, కో-ఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, ధర్మేంద్ర, కౌన్సిలర్లు ,వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

**విశాలాంధ్ర - కాకినాడ :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి గురువారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ, వివిధ జిల్లా స్థాయి అధికారులతో కలిసి హాజరయ్యారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనబీ వైద్య ఆరోగ్య

శాఖలో అమలవుతున్న వివిధ కార్యక్రమాల పురోగతి, శిశు సంక్షేమం, బాల్యవివాహాలు పాఠశాల విద్యా శాఖకు సంబంధించి మన బడి నాడు-నేడు, గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే గ్రామ/వార్డు సచివాలయాల్లో నమోదు అయిన అర్జీల పరిష్కారం, గడపగడపకు మన ప్రభుత్వం జగనన్నకు చెబుదాం తదితర ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై సీఎస్ జవహర్ రెడ్డి కలెక్టర్లుతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా జెనరసింహ నాయక్, ఐసీడీఎస్ పీడీ కె ప్రవీణ, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, విద్యా శాఖ ఆర్జేడీ, డీఈవో జీ నాగమణి, సీపీవో పీ త్రినాథ్, ఆరోగ్యశ్రీ సమన్వయ కర్త డా పీ రాధాకృష్ణ, పంచాయతీరాజ్, సమగ్ర శిక్ష ఇంజనీరింగ్ అధికారులు, డీఎల్డీవోలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమర్షియల్ భవనాలపై విజిలెన్స్ తనిఖీలు

**విశాలాంధ్ర - కాకినాడ/అమలాపురం :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన రెండు కమర్షియల్ భవనాలను గురువారం ఇన్‌చార్జి రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.కుమార్ తనిఖీ చేశారు. గాంధీ బజార్‌లోని ఎ. వెంకట నాగేశ్వర సురేంద్ర కుమార్ కమర్షియల్ కాంప్లెక్స్ (శ్రీ సాయి ఫ్యాషన్

ప్యాలెస్) తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు సదరు భవనమునకు సంబంధించి పార్కింగ్‌కు ఉపయోగించవలసిన స్థలము నందు షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్వహించుట, సెట్ బ్యాక్లు, బిల్డింగ్ ఎత్తులో వైవిధ్యం, 3వ ఫ్లోర్‌లో అనధికారిక నిర్మాణ, 4వ ఫ్లోర్ నందు షెడ్ నిర్మాణం మొదలగు అంశాలలో ఉల్లంఘనలను గుర్తించారు. మహిపాల వీధిలోని బొర్రా వీర వెంకట లక్ష్మి పద్మావతి కమర్షియల్ కాంప్లెక్స్ (హాపీమార్ట్)ను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు సదరు భవనమునకు సంబంధించి సెట్ బ్యాక్లు, బిల్డింగ్ ఎత్తులో వైవిధ్యం, 3వ,4వ ఫ్లోర్‌లలో అనధికారిక నిర్మాణం, పార్కింగ్‌కు ఉపయోగించవలసిన స్థలంలో హాపీమార్ట్ షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్వహించుట, ఫైర్ సేఫ్టీ ఎన్ఓసి మొదలగు అంశాలలో ఉల్లంఘనలను గుర్తించారు. ఈ గుర్తించిన ఉల్లంఘనలపై నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించబోతున్నట్లు ఇన్‌చార్జి రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె. కుమార్ తెలియచేసారు. ఈ తనిఖిలలో డిఇఇ(ఐ/సి) సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏఇఇలు సుధీర్, అచ్చిరెడ్డి మరియు టౌన్ ప్లానింగ్ అధికారులు , వార్డు సచివాలయ సిబ్బంది, విజిలెన్స్ కానిస్టేబుల్ లోవరాజు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహణపై సమావేశం

**విశాలాంధ్ర - రావులపాలెం :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహణపై మండల వనరుల కేంద్రం, రావులపాలెంలో ఎంఈఓ 1, ఎంఈఓ 2 క్రిష్టఫర్ శ్రీనివాసరాజు అధ్యక్షతన గురువారం సమావేశం

నిర్వహించారు. 9 విభాగాల్లో స్కూల్ గేమ్స్ పోటీలు జరుగుతాయని మండల విద్యాశాఖ అధికారులు మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కే లక్ష్మీ ప్రసూన తెలియజేశారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాట్మెంటన్, షటిల్, త్రోబాల్, టెన్నీ కాయిట్, యోగా, అథ్లెటిక్స్‌ను ఈనెల 11, 12, 13వ తేదీలలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల రావులపాలెం ప్రాంగణంలో ఈ పోటీలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులు నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని తొమ్మిది జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రైవేట్ స్కూల్స్ వ్యాయామ ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## ఈఓ ఆజాద్ బదిలీ ఖాయం?

**విశాలాంధ్ర - అన్నవరం :** అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానానికి విచిత్రంగా వర్క్ అరేంజ్మెంట్ ఆర్డర్‌లో జాయిన్ అయిన చంద్ర శేఖర్ ఆజాద్ తిరిగి యథాస్థానానికి బదిలీ అయ్యే సూచనలు స్పష్టంగా కనబడుతున్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు వారం రోజులలోపులో అన్నవరం దేవస్థానం పీఠం నుండి విముక్తి అయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయి. అన్నవరం

వచ్చినప్పుడు నుండి పలు వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడంతో అటు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖకు ప్రభుత్వానికి భక్తుల నుండి ఫిర్యాదులు ఆరోపణలు రావడం ఓ కారణంగా కనబడుతుంది. బ్రాహ్మణులకు వ్యతిరేకంగా పురోహితుల వేలం, ఉద్యోగస్తులు, సిబ్బంది పనివారు సైతం అన్నదానంలో భోజనం చేయకూడదని నిర్ణయం, చిన్న పాటి తప్పిదాలకు సైతం భారీజరిమానా వేయటం, ట్రస్ట్ ఆమోదం నెపంతో విచ్చలవిడిగా వాల్టా చట్టం 2022 నిబంధనలు ఉల్లంఘిస్తూ పనులు చేపట్టడం, వంటి వాటిపై పలు ఫిర్యాదులు భక్తుల నుండి కమిషనర్‌కు, ప్రభుత్వానికి వెళ్లడంపై బదిలీ వేటు ఖాయమని సంకేతాలు స్పష్టంగా వినపడుతున్నాయి.

## అన్ని కాలనీల్లో సిమెంటు రోడ్లు

**విశాలాంధ్ర-దేవరపల్లి:** గోపాలపురం నియోజకవర్గంలో అన్ని కాలనీలలో దశల వారీగా 100% సిమెంట్లు రోడ్లు నిర్మిస్తామని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు స్పష్టం చేశారు. దేవరపల్లిలో ఇందిరమ్మ కాలనీలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్లకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సంద

ర్భంగా ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు 20 వరకు కాలనీలు ఉన్నాయని, అన్ని కాలనీలలో సిమెంట్ రోడ్లు నిర్మిస్తామని అన్నారు. ఇందిరమ్మ కాలనీలో ఎన్ఆర్ఈజీపి రూ.30 లక్షల నిధులతో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. గ్రామాలలో పూర్తిస్థాయిలో సిమెంట్ రోడ్లు నిర్మించామని ఎక్కడైనా మిగిలి ఉంటే సిమెంట్ రోడ్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే తలారి అన్నారు. ఇండ్ల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ఇంటి యజమానులదేనన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ పొట్టి స్వర్ణలత, సర్పంచ్ కడిమి వీర కుమారి, సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్, వైసీపీ నేతలు పచ్చ రాంగోపాల్, మాధవరపు వెంకటేశ్వరరావు, దుగ్గిన గంగాధరరావు, గాలింకి వీరబాబు, కడిమి రాజు స్థానిక వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

**విశాలాంధ్ర-దేవరపల్లి:** వైద్య రంగంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని గోపాల పురం నియోజకవర్గ ఎమ్మెల్యే

తలారి వెంకట్రావు అన్నారు. దేవరపల్లి మండలం ఎర్నగూడెం సచివాలయం టూలో కుటుంబ డాక్టర్ విధాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజల వైద్యానికి డాక్టర్ కుటుంబ విధానం ద్వారా ప్రతి ఇంటింటికీ డాక్టర్ వైద్య సిబ్బంది వచ్చి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఉచితంగా మందులు కూడా ఈ కార్యక్రమం ద్వారా అందించనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంత భరత్ బాబు, ఉప సర్పంచ్ దొరబాబు, రాష్ట్ర పామాయిల్ డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్ర బాబు, ఎంపీపీ దుర్గారావు, జెడ్పీటీసీ పొట్టు స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## దుప్పలపూడిలో మనభూమి-దేశం

**విశాలాంధ్ర - అనపర్తి :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు దుప్పలపూడిలో గురువారం బిజెపి నేతలు వైసిపి నేత వల్లభశెట్టి రామ సతీష్ సహకారంతో మన భూమి మన దేశం కార్యక్రమం

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వల్లభశెట్టి శివపద్మిని, బిజెపి మండల అధ్యక్షులు తాడి గంగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తమలంపూడి వెంకట రామారెడ్డి, ఉపాధ్యక్షులు వాగేళ్ల రాజేష్, కె. సత్యనారాయణ రెడ్డి, జి. సత్యనారాయణ రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 9న జాతీయ లోక్ అదాలత్

**విశాలాంధ్ర - రాజమంహేంద్రవరం రూరల్ :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం తూర్పు గోదావరి జిల్లాలో ఈ దిగువ తెలుపబడిన అన్ని కోర్టుల్లో ఈనెల 9వతేదీ శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ శ్రీమతి గంధం సునీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, తూర్పు గోదావరి

జిల్లా పరిధిలో రాజమహేంద్రవరం, అమలాపురం, కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం , రామచంద్రపురం, రాజోలు, ఆలమూరు, తుని, ముమ్మిడివరం, కొత్తపేట, ప్రత్తిపాడు, అనపర్తి, రంపచోడవరం , అడ్డతీగల కోర్టుల యందు సెప్టెంబర్ 9 రెండవ శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో కోర్టులలో పెండింగ్ లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించనున్నట్టు తెలిపారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ప్రత్యేక అధికారి

**విశాలాంధ్ర - సీతానగరం:** మండల ప్రత్యేక అధికారి ఏపిడి జి. శ్రీనివాస్ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. మండలంలో కాటవరం, రఘుదేవపురం గ్రామాల్లో జరుగుతున్న మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గురువారం ఏ పి డి శ్రీనివాస్ పరిశీలించారు. కాటవరం గ్రామంలో జగనన్న కాలనీలో 6వేల రూపాయలతో 18 ఇళ్లకు జరుగుతున్న ఇంకుడు గుంతల పనులను పరిశీలించి అక్కడ నుండి రఘుదేవపురం గ్రామం



నుండి కూనవరం వెళ్లే నాలుగు కిమీ రహదారి ఇరువైపులా నాటిన మొక్కలకు రక్షణగా ఏర్పాటును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ నాగ శేష వేణి, టిఏ అంజి, ఫీల్డ్ అసిస్టెంట్లు నరసింహ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా భూ రీ సర్వే పనులు

**విశాలాంధ్ర - సీతానగరం:** మండలంలో సూచించిన గ్రామాల్లో శరవేగంగా భూ రీ సర్వే పనులు జరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే పనులు మండల వ్యాప్తంగా కొన్ని గ్రామాల్లో జరుగుతున్నాయని తహశీల్దార్ సత్యనారాయణరాజు తెలిపారు. ఈ సందర్భంగా

విశాలాంధ్ర విలేకరితో తహశీల్దార్ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం తొమ్మిది గ్రామాల్లో రీ సర్వే వేగంగా జరుగుతుందని అన్నారు. అధికారులు రైతులకు ఇబ్బందులు కలగకుండా సర్వే పూర్తి చేయాలని సూచించారు.

## యువగళంకు సంఘీభావం

**విశాలాంధ్ర - తాళ్లపూడి :** యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర నరసాపురం నియోజకవర్గం చేరుకున్న సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గం నుండి టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో యువగళం పాదయాత్రకు తరలి వెళ్లి సంఘీభావం తెలిపినట్లు కాకర్ల సత్య తెలిపారు.

## కొండేటికి మంత్రి విశ్వరూప్ పరామర్శ

**విశాలాంధ్ర - అమలాపురం :** ఇటీవల అస్వస్థతకు గురై హైదరాబాద్ హాస్పిటల్లో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబును రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైసిపి నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, కొండేటి వికాస్, సోదరుడు వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఈ నీరు తాగేదెలా?

**విశాలాంధ్ర - పెనుమంట్ర:** మండలంలోని ఆలమూరు పంచాయతీ పరిధిలో కోమటి చెరువు గ్రామంలో గత కొన్ని నెలల నుంచి మంచినీరు కలుషితమై బురద నీరుగా వస్తున్నదని కోమటి చెరువు గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత ఏడాది కూడా వరుసగా మంచినీళు కలుషితమై బురదగా వచ్చాయని, గ్రామ ప్రజలు అధికారులకు పలు సార్లు విన్నవించుకోగా సమస్య పరిష్కరించినప్పటికీ, మరలా కొన్ని నెలలుగా మంచినీటి పైపులలో నుంచి బురద నీరు వస్తుందని ఈ త్రాగునీరు ఈ విధంగా ఉంటే ఎలా తాగేదని గ్రామాన్ని పరిపాలించే నాయకులు కానీ సంబంధిత అధికారులు గానీ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి ముందుకు రావడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామ ప్రజలు దూర ప్రాంతాల నుండి మంచినీరు కొనుగోలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి కలుషితం అవుతున్న మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ పి. సూర్యనారాయణ రాజు వివరణ కోరగా సమస్య వారి దృష్టికి వచ్చిందని క్షేత్రస్థాయిలో డి .ఈ తో కలసి పరిశీలన చేయగా బోర్ మొత్తం పాడైపోవడంతో ఇటీవల జగనన్న కాలనీ కోసం ఏర్పాటు చేసిన కొత్త బోరును నుండి తాత్కాలికంగా ఆ గ్రామానికి నీటిసరఫరా అందించమని పంచాయతీ వారికి ఆదేశాలు జారీ చేశామని త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తామని ఆయన అన్నారు .

## స్కిప్పింగ్ పోటీలు

**విశాలాంధ్ర - పాలకొల్లు:** సెప్టెంబర్ నెల రోటరీ యూత్, సర్వీస్ మంత్‌లో భాగంగా శుక్రవారం పాలకొల్లు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాలకొల్లు గురుకుల విద్యాలయంలో వివిధ స్కూల్స్ నుండి వచ్చిన విద్యార్థులు కు స్కిప్పింగ్ పోటీలు నిర్వహించారు. పాలకొల్లు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పెనుమాక రామ్మోహన్ రావు మాట్లాడుతూ పోటీలలో గెలుపొందిన వారికి జూనియర్స్, సీనియర్స్ విభాగం నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు విద్యార్థులకు అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ రావాడ సతీష్,రోటరీ అసిస్టెంట్ గవర్నర్ యిమ్మిడి రాజేష్, ఫాస్ట్ ప్రెసిడెంట్ లు మద్దాల వాసు, చందక రాము, కటారి నాగేంద్ర, రోటరీ సభ్యులు కానూరి ప్రభాకర్, పోతాబత్తుల సత్యనారాయణ, గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ మహాపాత్ర, వివిధ స్కూల్స్ నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలకొల్లు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా విన్నకోట రమణ

**విశాలాంధ్ర - పాలకొల్లు:** పాలకొల్లు ప్రెస్ క్లబ్ అభివృద్ధితోపాటు పాత్రికేయుల సంక్షేమానికి అందరి సమిష్టి నిర్ణయంతో నిరంతరం పని చేస్తానని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు విన్నకోట వెంకటరమణ అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ భవనంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీ బాధ్యతలు తీసుకుంది. క్లబ్ అధ్యక్షునిగా విన్నకోట వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా ఎంఎస్‌వి సాంబశివరావుఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. క్లబ్ కోశాధికారిగా తోట రాంబాబు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో విన్నకోట రమణ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన పూర్వాధ్యక్షులు కెవిఎస్ఎల్ నరసింహారాజు మాట్లాడుతూ తన ఏడాది కాలంలో జరిగిన కార్యకలాపాలను వివరించారు. ఐజేయూ సభ్యులు ముత్యాల శ్రీనివాస్, ఏపీడబ్ల్యూజే జిల్లా ఉపాధ్య క్షుడు పిటి వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ క్లబ్ నూతన కమిటీ బాధ్యతగా మెలిగి సంఘ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. క్లబ్ నూతన ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ వి సాంబశివరావు మాట్లాడుతూ నూతన కమిటీ మాటలు తక్కువ పని ఎక్కువ అనే రీతిలో సంఘ అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. సహ పాత్రికేయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు విన్నకోట రమణ, ప్రధాన కార్యదర్శి సాంబశివరావులను ప్రెస్ క్లబ్ తరపున నాయకులు శాలువా కప్పి పూలమాలవేసి సత్కరించారు. సభలో సీనియర్ పాత్రికేయులు వీరా సత్యం, కాగిత సూర్యనారాయణ, మండెల అప్పలరాజు, మానాపురం సత్యనారాయణ, బిళ తిరుమలరాజు, పడాల గోపికృష్ణ, రాపాక రవిబాబు, బండి శ్రీనుబాబు, జయ రామకృష్ణ, కే. శాంతారామ్, కూనపురెడ్డి చిన్ని, తమ్మినీడి మురళీకృష్ణ, సరగం సత్యనారాయణ, కాటంశెట్టి రాంబాబు, కర్రా నాయుడు, జంపన నాగేంద్రప్రసాద్, షేక్ బాబాజీ, ఎస్ శాంతారామ్, సురేష్, నాని, భాను, తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయి దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు

**విశాలాంధ్ర -కొయ్యలగూడెం :** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కొయ్యలగూడెం ఏ వీ ఆర్ ఎం స్కూల్ వద్ద గల షిర్డీ సాయి మందిరం లో భక్తులు గోకులాష్టమి వేడుకలు పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలతో చిన్నారులు సందడి చేశారు. చిన్ని కృష్ణుని లీలలు వర్ణిస్తూ నృత్యరూపకం ప్రదర్శించారు. కార్యక్రమంలో షిర్డీ సాయి మందిరం ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా వ్యవసాయ, నీటిపారుదల సలహా మండలి సంయుక్త ప్రత్యేక సమావేశం

**విశాలాంధ్ర-ఏలూరు:** జిల్లా వ్యవసాయ సలహా మండలి, నీటిపారుదల సలహా మండలి సంయుక్త సమావేశం ఈ నెల 8వ తేదీ శుక్రవారం సాయంత్రం గం. 4లకు గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించబడుతుందని ఏలూరు ఇరిగేషన్ సర్కిల్ పర్యవేక్షక ఇంజనీరు కె. శ్రీనివాస్ తెలిపారు. ఖరీఫ్ 2023-24(ఫసలి 1433) పంటకు సంబంధించి వర్షాభావ పరిస్థితులు అనుసరించి వ్యవసాయ పంటలకు నీటి లభ్యతపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సాయంత్రం గం. 4లకు నిర్వహించే సమావేశానికి జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు, నీటి పారుదల సలహా మండలి సభ్యులందరూ హాజరు కావాల్సిందిగా కోరారు.

## లోకేష్ పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**విశాలాంధ్ర -భీమవరం:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రపై గునుపూడి వద్ద దాడి చేసిన వైసిపి నాయకులను వెంటనే అరెస్టు చేయా లని టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి డిమాండ్ చేశారు. వన్ టౌన్ పోలీసు అధికారులను ఆయన గురువారం కలిసి నారా లోకేష్ పై దాడి చేసి హత్యాప్రయత్నం చేసిన వారిని వదిలి తెలుగుదేశంపార్టీ నాయకులు యువగళం వాలంటర్లపై హత్యాయత్నం అక్రమకేసులు పెట్టి అరెస్టు చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు నీలతి రమేష్, టిడిపి నాయకులు ఎద్దు ఏసుపాదం, ఎండి నౌషాద్, గంటా త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే రాట్నాలకుంటలో జగనన్నకు చెబుదాం

**విశాలాంధ్ర-పెదవేగి:** ప్రతి బుధవారం, శుక్రవారం మండలస్థాయిలో జేకేసి గ్రీవెన్స్ డే నిర్వహణలో భాగంగా పెదవేగి మండలం రాట్నాలకుంటలో జిల్లా కలెక్టర్ స్థాయిలో మొట్ట మొదటి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీ శుక్రవారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. మండలంలో రాట్నాలకుంట మెయిన్ రోడ్ లోని సాయిబాబా గుడివద్ద గల అన్నపూర్ణఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఉదయం గం.10 నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదవేగి మండల ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు. చింతలపూడి మండలంలో ఈ నెల 13వతేదీన, ద్వారకాతిరుమల మండలంలో 15న, టి. నర్సాపురం మండలంలో20న, ఉంగుటూరు మండలంలో 22న, ముసునూరు మండలంలో 27న, కలిదిండి మండలంలో 29న నిర్వహిస్తారని తెలిపారు.

# బీజేపీకి వ్యతిరేకంగా పోరాడే శక్తి కాంగ్రెస్‌కే ఉంది

**విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ :** ప్రజా సమస్యలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే శక్తి జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకే ఉందని మాజీ ఎంపి కనుమూరి బాపిరాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ జోడో యాత్ర చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుని పిలుపులో భాగంగా జిల్లా అధ్యక్షుడు మార్నీడి బాబ్జీ ఆధ్వర్యంలో జయలక్ష్మీ సెంటర్ నుండి హౌసింగ్ బోర్డ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపి కనుమూరి బాపిరాజు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి పెట్రోలు, డీజిల్, నిత్యవసర సరుకులు ధరలు పెంచి సామాన్యునిపై ధరల భారం మోపాయన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రవేటీకరణ చేయడంతో ఉద్యోగులు రోడ్డున పడ్డారన్నారు. దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. నిరంతరం దేశ ప్రజా సమస్యలపై పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ పోరాడుతూనే ఉందని వచ్చే ఎన్నికల్లో మత తత్వ పార్టీ బిజెపిని గద్దె దించేందుకు ఓటు రూపంలో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. మార్నీడి బాబ్జీ మాట్లాడుతూ బిజెపి ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా దేశంలో ఓర్పు, సహనంతో కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలపై పోరాడుతుందన్నారు. కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్యులు రోడ్డున పడ్డారని అన్నారు.. రాహుల్ ప్రధాని అయితే దేశం విద్య, ఉద్యోగం, వైద్యం, మౌళిక వసతులు, రైతుల అభివృద్ధి సాధ్యమవుతుందని. అన్నారు. కేంద్రంలో బిజెపిని ధీటుగా ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్కి మాత్రమే ఉందన్నారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30 నాటికి భూ హక్కు పత్రాలు పంపిణీ చేయాలి

**విశాలాంధ్ర-భీమవరం:** ఈ నెల 30వ తేదీ నాటికి పెండింగ్ లో ఉన్న భూ హక్కు పత్రాలు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.గురువారం విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్ లు, జాయింట్ కలెక్టర్లతో రీ సర్వే కి సంబంధించిన అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ హక్కు పత్రాల పంపిణీ కి సంబంధించి ప్రత్యేక దృష్టి సారించిందని అందుకుగాను సెప్టెంబర్ 30వ తేదీ నాటికి పెండింగ్ లో ఉన్న భూ హక్కు పత్రాలు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. కొన్ని జిల్లాల్లో ఆన్లైన్ నందు పెండింగ్ లో ఉన్న కరెక్షన్ ఆఫ్ మాడ్యూల్స్ అంటే భూ హక్కు పత్రాలలో వచ్చే వ్యక్తి పేరు, ఊరి పేరు, ఖాతా నెంబరు తదితర వాటిని వెరిఫై చేసే వాటిలో ఎటువంటి తప్పిదాలు లేకుండా ఈ శనివారం నాటికి పూర్తి చేయాలని తదనంతరం భూ హక్కు పత్రాలను జెనరేట్ చేసి ప్రింటింగ్ కి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేయాలన్నారు. గతంలో భూమిలేని నిరుపేదలందరికీ అసైన్ చేసిన ప్రభుత్వ భూమిలో లబ్ధిదారుడు ఉన్నాడా, వారి వారసులు ఉన్నారా లేదంటే వేరే ఎవరైనా ఉన్నారా వారికి ఏ సంవత్సరంలో కేటాయించారు వంటి వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేసే ప్రక్రియ సెప్టెంబర్ 10 తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ఫేస్ 2 కింద పెండింగ్ లో ఉన్న భూహక్కు పత్రాలు జిల్లాకు రాగానే త్వరితగతిన వెంటనే పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి కె. జాషువా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా 'అధరం-మధురం'

**విశాలాంధ్ర-ఆకివీడు :** అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే విధంగా తెలుగు కన్నడ భాషలలో అధరం- మధురం చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు కన్నడ చిత్ర దర్శకుడు నారి శ్రీనివాస్( స్మైల్ శ్రీనివాస్)చెప్పారు. గురువారం ఆకివీడు వచ్చిన ఆయన తెలుగు చిత్ర దర్శకుడు, ఈటీవీ శివలీలలు ఫెమ్ పువ్వాడ విజయభాస్కర్‌తో కలిసి ఆకివీడులోని ప్రముఖ న్యాయవాది పువ్వాడ రాజా అమర్నాథ్ నివాసంలో విలేకరులతో మాట్లాడారు. చిత్ర విశేషాలు గురించి ఆయన వివరించారు. ద్విభాష చిత్రంగా తిరకెక్కే ఈ చిత్రాన్ని ఆకివీడు, భీమవరం ప్రాంతాల్లో చిత్రీకరణ చేస్తామన్నారు. ఇప్పటివరకు తాను కన్నడ భాషలో ఐదు చిత్రాలు తీసినట్లు చెప్పారు. వీటిలో ఓ మై లవ్ చిత్రం ప్రేక్షకుల ఆదరణ పొందడమే కాక 50 రోజులు దిగ్విజయంగా ప్రదర్శించబడిందన్నారు. యూట్యూబ్లో ప్రేక్షకుల మన్ననలు పొందడమే కాక వారి నుంచి మంచి కామెంట్స్ కూడా ఆ చిత్రం పొందిందన్నారు. జనవరి నుంచి అధరం-మధురం చిత్రం షూటింగు ప్రారంభమవుతుందన్నారు. ఇప్పటికే సాంకేతిక నిప్పులతో పాటు, పాటల రికార్డింగ్, ప్రీ ప్రొడక్షన్ పనులలో నిమగ్నమై ఉన్నట్లు ఆయన చెప్పారు. హీరో, హీరోయిన్లను ఎంపిక చేయాల్సి ఉందన్నారు.మాటకు ఎంత విలువ ఉండాలి, ఎంత మధురంగా ఉండాలి అనే పాయింట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు చెప్పారు. గుండెకు హత్తుకుపోయే సన్నివేశాలతో పాటు, కుటుంబ కథాచిత్రంగా అందర్నీ అలరించే విధంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు స్మైల్ శ్రీనివాస్ చెప్పారు.

## వైభవంగా ఆలయంలో పవిత్ర మాసకళ్యాణ మహోత్సవాలు

**విశాలాంధ్ర - ముదినేపల్లి :** మండలంలోని సింగరాయపాలెం చేవూరుపాలెం సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి పవిత్ర మాసోత్సవ కల్యాణ మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు దంపతులను, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణలను ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ శొంఠి నాగరాజు, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నేల సంధ్య, అర్చక బృందం వేదమంత్రాలతో, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే , ఎమ్మెల్సీలను దుశాలవాతో సత్కరించి స్వామివారి ఫోటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఘంటా సంధ్య , వైస్ ఎంపీపీ రాచూరి రాధ, నాయకులు బోయిన రామరాజు, కోమటి విష్ణువర్ధన్ బొర్రా శేషుబాబు, గంటా కోటేశ్వరరావు , బేతపూడి వెంకటరమణ, పైడిపాటి వెంకటరమణ, చీదేళ్ళ సుబ్రహ్మణ్యం , ఆనందదాసు శివ నాగేంద్ర, రంగిశెట్టి నరసింహారావు, ట్రస్టీ బోర్డు సభ్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మేధా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కృష్ణాష్టమి

**విశాలాంధ్ర - కొయ్యలగూడెం :** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కొయ్యలగూడెంలో మేధా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వద్ద కరస్పాండెంట్ మధు ఆధ్వర్యంలో వందమంది చిన్నారులతో శ్రీకృష్ణుని

వేషధారణలు, గోపికల వేషధారణలు, చిన్నారులతో వేయించి జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ఉట్టు కొట్టించారు. స్కూల్ ప్రాంగణమంతా విద్యార్థిని విద్యార్థుల ఆటపాటలతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధనరాజు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కార్మికుడి మృతి

**విశాలాంధ్ర-ఆకివీడు:** ఆకివీడు ఐ భీమవరం రోడ్లో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రైస్ మిల్ కార్మికుడు పైల చిన్న అప్పలనాయుడు (45) మృతి చెందాడు. బుధవారం రాత్రి తాళ్లకోడు లోని ఒక గృహప్రవేశ కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి ఆకివీడు ఎస్సై బి నాగబాబు సీసీ ఫుటేజీ పరిశీలించారు. అయితే స్థానికులు ఇది మర్డర్ అని భావిస్తూ ఆందోళన చేపట్టారు .మృతుడు దుంపగడప రైల్వే గేటు సమీపాన మిద్దే వారి వీధికి చెందిన మృతుడికి ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. ప్రమాదపు వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై తెలిపారు.

## ఘనంగా మాస్టర్ జీ పుట్టినరోజు వేడుకలు

**విశాలాంధ్ర - ముమ్మిడివరం :** ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని పోలమ్మ చెరువుగట్టు జై బుద్ధని పార్క్‌వద్ద విశ్వజనా కళామండలి జాతీయ అధ్యక్షులు, ప్రజా వాగ్గేయకారులు, సినీ గేయ రచయిత, మూలవాసుల సిద్ధాంతకర్త మాస్టర్ జీ 72వ పుట్టినరోజు వేడుకలు విశ్వజనా కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డీ నాగేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి భారీ కేకు కట్ చేసి మాస్టర్ జీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డి నాగేశ్వరరావు మాట్లాడుతూ మాస్టర్ జీ విలువలను కొనియాడారు, మాస్టార్ జీ అంబేద్కర్ సిద్ధాంతాన్ని తన పాఠం ద్వారా కళల ద్వారా తన నైపుణ్యం ద్వారా ప్రసారం చేసే గొప్ప వ్యక్తి అని, కళాకారుడు, కార్యక్రమంలో రమాబాయి సంఘం మహిళా మండలి అధ్యక్షురాలు పుణ్యమతుల రజని, బిఎస్ఐ జనరల్ సెక్రెటరీ మట్ట వెంకటరావు, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు జె సత్యనారాయణ, బిఎస్ఐ నాయకులు యమ్ ఆశీర్వాదం, ఆర్‌పిఐ రాష్ట్ర ప్రధాన అధ్యక్షులు పివి చక్రవర్తి, మెండి కమల, విశ్వజనా కళా మండలి జిల్లా అధ్యక్షురాలు కాశి సింహాద్రి వర్య, కేవస్ ఎన్ మూర్తి, బీర ప్రమీల, జంగా జ్యోతి, బీర నాగ దుర్గ, బీర లావణ్య, మెండి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలి

**విశాలాంధ్ర-దేవరపల్లి:** ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు పేర్కొన్నారు. దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం హౌసింగ్ జల జీవన మిషన్ హెల్త్ సంబంధించి సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దుర్గారావు మాట్లాడుతూ దేవరపల్లిలో జగనన్న కాలనీలో ఇళు నిర్మించుకోవడానికి లబ్ధిదారులు మరింత ముందుకు రావాలన్నారు. దేవరపల్లి మండలంలో అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ముఖ్యంగా సిసి రోడ్లు డ్రైన్లు నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కృష్ణంరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కుమారి, హౌసింగ్ ఏఈ ముఖర్జీ, మండల పరిషత్ సూపరింటెండెంట్ జి. శాంతి మండలంలోని అధికారులు పాల్గొన్నారు.

## బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నూతన భవన శంకుస్థాపన

**విశాలాంధ్ర - ఉండ్రాజవరం:** బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ భవన నిర్మాణం కొరకు మోర్త గ్రామంలో స్థలం కేటాయించి, సహకరించిన పిఏసిఎస్ అధ్యక్షులు ఆలపాటి నరేంద్ర ప్రసాద్‌కు మోర్త బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. గురువారం గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సంఘ భవనంను అధ్యక్షులు వీరవల్లి వెంకట సుబ్బారావు, లక్ష్మి దంపతుల చేతుల మీదుగా ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. 250 మంది సభ్యులు గల తమ సంఘానికి గ్రామ పంచాయతీకి చెందిన ఆరు సెంట్లు స్థలమును కేటాయించిన పంచాయతీ సర్పంచ్ చిటికెన సుజని, ఉప సర్పంచ్ దాపర్తి సందీప్, పంచాయతీ బోర్డు మెంబర్లకు ఈ సందర్భంగా సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తణుకు నాయకులు కామన మునిస్వామి, తూరు గోపు వెంకటేశ్వరరావు, ఉండ్రాజవరం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ నిమ్మన వెంకట శ్రీనివాస్, సంఘం వైస్ ప్రెసిడెంట్ ఉచ్చింతల ఉప్పలాచారి, సెక్రెటరీ అమ్మిన ప్రకాష్, జాయింట్ సెక్రెటరీ షేక్ వలీ, కోశాధికారి చప్పిడి హనుమంతరావు, అయిసెట్టి విజయరాజు , పినిశెట్టి ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటా

**విశాలాంధ్ర-ఉండి:** ప్రజలు అధైర్య పడవద్దు...అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. మంగళవారం తెదేపా జాతీయ కార్యదర్శి లోకేష్ పాదయాత్రలో భీమవరం నియోజకవర్గం గునిపూడిలో జరిగిన సంఘటన చాలా బాధాకరమని ఉండి మాజీ శాసనసభ్యులు వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. లోకేష్ పాదయాత్ర పై అల్లరి మూకలు, రాళ్లు, సీసాలు విసిరి కర్రలతో దాడి చేయడం మంచి పరిణామం కాదని వారు మండిపడ్డారు. ఇటువంటి పరిణామం ఇదే మొదటి సారి అని ఇటువంటి ఆచారాన్ని తీసుకురావడం సమంజసం కాదని వారు హితవు పలికారు లోకేష్ పై దాడి చేయడం అమానుషం అని ఇంతవరకు గోదావరి జిల్లాలలో ఇటువంటి దుర్ఘటన జరగలేదని ఇది వైకాపా తోనే మొదలయ్యిందన్నారు.యువగళం పాదయాత్రకు పార్టీ కుటుంబ సభ్యులందరూ అండగా నిలుస్తూ జయప్రదం చేయాలని వారు కోరారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**విశాలాంధ్ర - రాజోలు :** మండలం వ్యాప్తంగా గురువారం సాయంత్రం కృష్ణాష్టమి వేడుకలు పలు ప్రాంతాలలో ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో రాజోలు మండల కేంద్రం రాజోలు భారం వారి వీధిలో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు సందడి చేశారు. ఒకవైపు వర్షం వస్తున్నా గాని వారు వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపికలు ఉట్టు లాగుతుంటే కృష్ణుడు వేషంలో ఉన్న చిన్నారి ఉట్టు కొట్టడం చూపరులను ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఒకే డోర్ నెంబర్‌లో 10 ఓట్లు మించి ఉండకూడదు

**విశాలాంధ్ర - రాజోలు :** రాజోలు నియోజకవర్గం పరిధిలో ఓటర్ల జాబితాలోని తప్పులను సవరించేందుకు కొత్త ఓట్లు నమోదు చేసేందుకు బిఎల్‌వోలు విధులు నిర్వహిస్తున్నారని రాజోలు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వి. శివశంకర ప్రసాద్ తెలిపారు. గురువారం రాజోలు తహసీల్దార్ కార్యాల యంలో రాజోలు నియోజక వర్గం పరిధిలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఒకే డోర్ నెంబర్లు 10 ఓట్లు మించి ఉండకూడదని అటువంటి వాటిని గుర్తించి సవరిస్తున్నామన్నారు. కొత్త ఓట్లు నమోదుపై దృష్టి సారిస్తున్నామని, దానికి రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలన్నారు. రాజోలు, మలికిపురం తహశీల్దార్‌లు బిఎం ముక్తేశ్వరరావు, వివిఎల్ నరసింహారావు, డిప్యూటీ తాసిల్దారులు సిహెచ్ భాస్కరరావు, శ్రీనివాసరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాజుపాలెంలో మహాశక్తి చైతన్య రథయాత్ర

**విశాలాంధ్ర - కిర్లంపూడి :** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ గంధం మహేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ గోడే దొరబాబు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహిళల మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహాశక్తి కమిటీ వైస్ చైర్మన్ పాలూరి బోసు బాబు, కంచుమర్తి రాఘవ, దాపర్తి సీతారామయ్య, మహిళలతో కలిసి భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే జ్యోతుల నెహ్రూను రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టో రూపొందించడం జరిగిందని విజయదశమికి సంపూర్ణ మేనిఫెస్టో రూపొందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలినాటి ధర్మానందకుమారి, నకిరెడ్డి సూర్యవతి, గుమ్మల అనంతలక్ష్మి, రాపాక లక్ష్మి, ఎల్లాటి అమ్మాజీ, గొల్లవిల్లి శ్రీదేవి, చెక్కా మరియా, గొల్లవిల్లి వరలక్ష్మి, తిప్పన సత్యవతి, గోడే దొరబాబు, కొల్లా రాజారావు, కొల్లి చిన్నారి, గేద్దం వెంకట అప్పారావు, పి మహాలక్ష్మి, గ్రామ కమిటీ అధ్యక్షుడు గోడె రాజా కొల్లి గంగ, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కకాటు దోష నివారణకు ఏఆర్‌వీ వ్యాక్సిన్

**విశాలాంధ్ర - ఆలమూరు :** కుక్కకాటు దోష నివారణకు వినూత్న రీతిలో యాంటీ రేబిస్ వ్యాక్సిన్ (ఏఆర్ వీ)ను కుక్కలకు అందించిన సంఘటన ఆలమూరు మండలంలోని మోదుకూరులో బుధవారం జరిగింది. కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలను తీవ్రంగా గాయపరుస్తున్నాయనే విషయాన్ని గ్రామస్తులు స్పందనలో ఇచ్చిన పిర్యాదు మేరకు గ్రామ పంచాయతీ సత్వరమే స్పందించింది. గ్రామ సర్పంచ్ పెంటపాటి శ్యామల వెంకట్రావు, కార్యదర్శి పి రాజు నేతృత్వంలో పశు వైద్యాధికారి జి సుభాష్, క్షేత్ర స్థాయి గ్రామ సహాయకులు కె రమేష్ తదితరులు గ్రామంలో ఉన్న కుక్కలన్నింటిని పట్టుకుని ఏఆర్ వీని అందజేశారు. దీనివల్ల పొరపాటున కుక్క కరిచినా ఏవిధమైన దోషం ఉండదని వైద్యాధికారి సుభాష్ పేర్కొన్నారు. కుక్కలకు ఏ విధమైన హానిలేకుండా జననాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామ పంచాయతీ చేపట్టిన ఈ వ్యాక్సిన్ పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఎంపీటీసీ చుండ్రు సునీత, నల్లి రాజు, ఆకుల రామ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 9న జనసేన మహాసంకల్పయాత్రకు శ్రీకారం

**విశాలాంధ్ర - అమలాపురం :** అమలాపురం నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం జనసేనపార్టీ గెలుపే లక్ష్యంగా మహాసంకల్ప యాత్ర ఈ నెల 9వ తేదీ ఉదయం ప్రారంభించనున్నట్లు జనసేన అమలాపురం ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు తెలిపారు. అల్లవరం మండలం తాడికోన శివాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం యాత్ర షెడ్యూల్ విడుదల చేస్తామన్నారు. అధినేత పవన్ కళ్యాణ్ అనుమతితో ఈ మహాసంకల్ప యాత్ర చేపడుతున్నామన్నారు. మహాసంకల్ప యాత్ర కరపత్రం జనసేనాని పవన్ కళ్యాణ్ చేతులమీదుగా ఆవిష్కరించామని రాజబాబు చెప్పారు.

## సర్వమానవాళికి మార్గదర్శి క్రీస్తు ఏసు ప్రభువే

**విశాలాంధ్ర - పెద్దాపురం :** సర్వ మానవాళికి మార్గదర్శి క్రీస్తు ఏసు ప్రభువేనని ప్రముఖ దైవజనులు కె అభిషేక్, జయకుమార్‌లు అన్నారు. మండలం లోని తిరుపతి క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరంలో రెవరెండ్ నంగిన సత్యా నందం ఆధ్వర్యంలో సీజీఎం వ్యవస్థాపకులు నంగిన శామ్యూల్ సుదీప్ అధ్యక్షతన మూడు రోజుల ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. సీజీఎం వ్యవస్థాపకుల శామ్యూల్ సుదీప్ అధ్యక్షతన జరిగిన ఉపవాస కూడికల్లో వారు మాట్లాడుతూ ప్రపంచ శాంతికై ప్రతీ ఒక్కరూ పరిశుద్ధ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో అశాంతి వాతావరణం నెలకొందని, ప్రశాంత వాతావరణం కోసం ప్రతీ ఒక్కరూ మోకరిల్లు ప్రార్థన ఎంతో అవసరమన్నారు. తద్వారా ప్రపంచ శాంతి ఏర్పడుతుందని. ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని అయన సూచించారు. అనంతరం మందిరం నిర్వహకులు శామ్యూల్ సుదీప్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించే ఉపవాస ప్రార్థనల్లో భాగంగా రెండవ రోజు ప్రసంగాలందించడం జరిగిందన్నారు. 8వ తేదీతో ఉపవాస ప్రార్థనలు ముగిస్తాయన్నారు. ఈ సందర్భంగా ఫాస్టర్ ఆనంద్ కుమార్ ఆలపించిన క్రైస్తవ భక్తిగీతాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిజిఎం బందం, అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.